క్లుప్తంగా

మజ్జిగ పంపిణీ

స్టేషన్‌ఘన్‌పూర్ : మండలంలోని శివునిపల్లిలో బరోడా బ్యాంక్ సమీపాన శ్రీలక్ష్మీ ఆప్టికల్స్ వద్ద వికాస తరంగణి ఆధ్వర్యంలో శనివారం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వికాస తరంగణి అధ్యక్షుడు నాగబండి వెంకట్రామనర్సయ్య మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో ప్రజలు, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వికాస తరంగిణి కార్యదర్శి వీటీ శ్రీనివాస్, కోశాధికారి శ్రీనివాస్, కుసుమ రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వ్యక్తి అరెస్ట్



జనగామ రూరల్: పట్టణంలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ రఘుపతిరెడ్డి, ఎస్సై భరత్ తెలిపారు. పట్టణానికి చెందిన ఎస్.రాఘవేంద్ర కారుడ్రైవర్‌గా పని చేస్తున్నాడు. గతంలో మోటార్ సైకిళ్ల దొంగతనం చేయగా పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపారు. విడుదల అయ్యాక మళ్లీ కారు డ్రైవింగ్ చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. వచ్చే డబ్బులు సరిపోకపోవడంతో మళ్లీ దొంగతనాలు చేయడం ప్రారంభించాడు. ఈ క్రమంలో పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో ఇంటికి తాళం వేసిన ఇంట్లో తాళం పగుల గొట్టి టీవీని దొంగిలించాడు. అతనిని పట్టుకొని కేసు నమోదుచేసి రిమాండ్ చేసినట్టు వారు తెలిపారు.

కల్యాణలక్ష్మి చెక్కు రిజెక్ట్



జనగామ : రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.లక్ష కల్యాణలక్ష్మి చెక్కు బ్యాంకులో రిజెక్ట్ చేశారని పట్టణంలోని సంజయ్‌నగర్ 15వ వార్డుకు చెందిన మోతె ప్రశాంత్ అన్నా రు. శనివారం ఆయన జిల్లా కేంద్రంలో మాట్లాడుతూ గత ఏడాది తమ చెల్లె మౌనిక వివాహం చేయగా ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకం ద్వారా చెక్కు అందించారన్నారు. చెక్కును వెంటనే బ్యాంకులో డిపాజిట్ చేయగా అందులో డబ్బులు లేవని రిజెక్ట్ చేసినట్లు ప్రశాంత్ తెలిపాడు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ నెరవేరడం లేదని, రూ.లక్ష నగదుతో పాటు తులం బంగారం ఇవ్వాలని కోరారు.

ఆత్మరక్షణకు కరాటే దోహదం

బచ్చన్నపేట : ప్రతి ఒక్కరూ ఆడ, మగ తేడా లేకుండా అందరూ కరాటే నేర్చుకోవాలని అది మన ఆత్మరక్షణకు దోహదపడుతుందని డబ్ల్యూఎఫ్ఎస్‌కేఓ జిల్లా అధ్యక్షుడు, కరాటే బ్లాక్ బెల్ట్ 6వ డాన్ మాస్టర్ పి. విక్రమ్ తెలి పారు. శనివారం ఆయన మాట్లాడుతూ స్థానిక జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఈ క్లాసులను నిర్వహిస్తున్నామని అన్నారు. వారంలో సోమ, బుధ, శుక్ర వారాల్లో తరగతులను ఉదయం 6 నుండి 7 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

కోతుల స్వైర విహారం

జనగామ: పట్టణంలోని 2వ వార్డు మిషన్ కాంపౌండ్ ఏరియాలో శనివారం కోతులు స్వైర విహారం చేశాయి. అదే కాలనీకి చెందిన యువకుడు మాదంశెట్టి ఉపేందర్ దారి వెంట వెళ్తుండగా పదుల సంఖ్యలో కోతులు దాడి చేశాయి. ఈ ఘటనలో ఉపేందర్ ఒంటిపై తీవ్ర గాయాలు కాగా, స్థానికులు వెంటనే జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. పట్టణంలో కోతుల నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

దుర్గామాతకు బోనాలు

బచ్చన్నపేట : మండలంలోని బసిరెడ్డిపల్లిలో దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా ఆలయానికి గ్రామస్తులు అందరూ శనివారం ఘనంగా బోనాలను చేసి మొక్కులు చెల్లించుకున్నారు. రాత్రి వేళ గ్రామస్తులు బోనాలను ఎత్తుకొని శివసత్తుల పూనకాలతో, డప్పుచప్పుళ్లతో వైభవంగా తీసుకెళ్లారు. ఆదివారం గ్రామస్తులు అందరూ తమ తమ వ్యవసాయ బావుల వద్దకు వన భోజనాలకు వెళ్లనున్నారు. ఎస్సై సతీష్‌కుమార్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



జనగామ రూరల్: బీజేపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేసి తమ సత్తా చాటాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ అన్నారు. శనివారం పట్టణంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు లద్దునూరి మహేష్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల బూత్ స్థాయి అద్యక్షులు, కోఆర్డినేటర్లు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కండేయులు, నరేష్,మహేందర్,అనిల్, శ్రీనివాస్, తిరుపతి, తిరుమల్‌రెడ్డి, రఘు, పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమ పాలన అందిస్తున్న కాంగ్రెస్

● ఎమ్మెల్యే కడియం శ్రీహరి



జఫర్‌గఢ్ : కాంగ్రెలో చేరిన బీఆర్ఎస్ నేతలు



పాలకుర్తిలో ..

జఫర్‌గఢ్: రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమ పాలన అందిస్తున్నట్లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. మండలంలోని హిమ్మత్‌నగర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సుమారు వంద మంది హనుమకొండలోని తన నివాసంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్‌లో శనివారం చేరారు. వారికి కండుక కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనకు ఆకర్షితులై బీఆర్ఎస్ నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు అన్ని విధాలా అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అశోక్, మహేందర్, సందీప్, పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

పాలకుర్తి : ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని మంచుప్పుల మాజీ సర్పంచ్ బొమ్మగాని కొంరయ్య, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు వనమాల సోమనాథం, యాదవ సంఘం అధ్యక్షులు వక్కల సమ్మయ్య, ఉదరి యాదలక్ష్మి, ఉపేందర్, కల్వగిరి, సోమయ్య, వనమాల శ్రీనివాస్ కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో పరుశరాములు, ఉపాధ్యక్షులు గోగుల సంపత్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

రఘునాథపల్లి: మండలంలోని గోవర్ధనగిరిలో బీఆర్ఎస్‌కు చెందిన మాజీ సర్పంచ్ శంకరి అనిత శ్రీనివాస్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు శుక్రవారం రాత్రి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఆమె కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

స్టేషన్‌ఘన్‌పూర్: బ్లాక్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ నాగరబోయిన శ్రీరాములు ఆధ్వర్యంలో మండలంలోని మీదికొండలో పార్టీ నేతలు శనివారం విస్తృత ప్రచారం చేపట్టారు. పార్టీకి చెందిన కరపత్రాలను పంపిణీ చేశారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కావ్య గెలుపు కోరుతూ ప్రచారం

జఫర్‌గఢ్: కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. శనివారం రోజున వడ్డెగూడెంలో ఇంటింటా ప్రచారంతో పాటు ఉపాధి కూలీలకు వద్దకు వెళ్లి ఓటర్లను వారు అభ్యర్థించారు.మాలమహానాడు ఆధ్వర్యంలో జఫర్‌గఢ్ శివారు వడ్డెగూడెంలో మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరాముల పవుడి, అంకేశ్వరపు రమేష్, జముల నాగరాజు శనివారం ప్రచారాన్ని నిర్వహించారు.ఎల్లయ్య, రజిత, శారద, కొంరయ్య, రేణుక, లింగమ్మ, ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పుల : చిన్నమదూరులో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వంగ దశరథ ఆధ్వర్యంలో శనివారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు నాయకులు, యువజన కార్యకర్తలు ఉపాధి హామీ పనుల వద్దకెళ్లి కాంగ్రెస్‌ను గెలిపించాలని ప్రచారం చేశారు.

బీజేపీ, కాంగ్రెస్‌కి బుద్ధి చెప్పాలి

● మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



కొడకండ్ల : మాట్లాడుతున్న దయాకర్‌రావు



లింగాలఘణపురం: మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

కొడకండ్ల : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌లకు తగిన బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం మండలంలోని ఎంపీటీసీ క్లస్టర్ల వారీగా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ వందరోజుల్లో అమలు చేస్తామన్న హామీలను కాంగ్రెస్ విస్మరించిందన్నారు. తెలంగాణ హక్కులను కాపాడేది బీఆర్ఎస్ మాత్రమేనని, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పెద్దబాయితండాకు చెందిన వాంకుడోత్ లాలూ ఎర్రబెల్లి సమక్షంలో సొంత గూటికి చేరాడు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సిందె రామోజీ, ఎంపీపీ జ్యోతి, మార్కెట్ చైర్మన్ రాము, ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య, సతీష్‌గౌడ్, గాంధీనాయక్ పాల్గొన్నారు.

నీ ఎజెండా ఏమిటో చెప్పాలి

లింగాలఘణపురం: బీఆర్ఎస్‌ని వీడి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి నీ ఎజెండా ఏమిటో చెప్పాలని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ప్రశ్నించారు. శనివారం బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి సుధీర్ కుమార్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని కుందారం, కిష్టగూడెం, చీటూరు, పటేల్‌గూడెం, నవాబుపేట, కొత్తపల్లి, వనపర్తి, నేలపోగుల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం వడిచర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరానని చెబుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి గతంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎంపీగా, ఎమ్మెల్సీగా ఉండి ఏం చేశావు అన్నారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, ఎంపీపీ జయశ్రీఉపేందర్‌రెడ్డి, వడిచర్ల ఎంపీటీసీ గండి మంగమ్మయాదగిరి, ఎంపీటీసీ రాజిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

రఘునాథపల్లి: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేశ్ కోరారు. శనివారం మండలంలోని పొట్టిగుబ్బటితండాలో ఆయన పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ప్రజలు కేసీఆర్‌కు అండగా నిలవాలి

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్‌కు ప్రజలంతా అండగా ఉండాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కనకం గణేష్ అన్నారు. మండలంలో ని చాగల్లులో శనివారం బీఆర్ఎస్ నాయకులు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ విస్తృత ప్రచారం చేపట్టారు. గ్రామంలో ఇంటింటా తిరుగుతూ పార్టీ కరపత్రాలు పంచుతూ ప్రచారం చేపట్టారు.

'క్యామ' గెలుపు కోరుతూ ప్రచారం

జనగామ: బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం గెలుపు కోరుతూ పట్టణంలోని 20వ వార్డులో కౌన్సిలర్ జూకంటి లక్ష్మిశ్రీశైలం ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. మునిసిపల్ చైర్‌పర్సన్ పోకల జమునలింగయ్య, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, పసుల ఏబేలు, గజ్జెల నర్సిరెడ్డి, తిప్పారపు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. 30వ వార్డులో తిప్పారపు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వార్డు అధ్యక్షకార్యదర్శులు పులి భరత్, రాజకుమార్, మహిళా అధ్యక్షురాలు మాదారపు మారియా, నర్ర నవీన్, బొట్ల సాయి, మనీ, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపునకు కార్యకర్తలు, నాయకులు అందరూ కృషి చేయాలని ఎంపీపీ బావండ్ల నాగజ్యోతికృష్ణంరాజు అన్నారు. శనివారం మండలంలోని కట్కూర్‌లో ప్రచారాన్ని నిర్వహించారు.

సంక్షేమానికి ఓటేయండి



జనగామ: రైల్వేస్టేషన్ వద్ద ఛాయ్ హోటల్ వద్ద ప్రచారం చేస్తున్న ప్రశాంత్‌రెడ్డి



బచ్చన్నపేట: డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి సమక్షంలో పార్టీలో చేరిన నాయకులు

జనగామ : పదేళ్ల ప్రత్యేక రాష్ట్రంలో కేసీఆర్ నియంత పాలన, గద్దె దిగిన తర్వాత ప్రజా సంక్షేమ పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ తరుపున ఎంపీగా పోటీ చేస్తున్న చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాని కాంగ్రెస్ యువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి కోరారు. శనివారం పట్టణంలోని రైల్వేస్టేషన్, పాతబీటుబజారు, గోల్డ్ బజార్, కూరగాయల మార్కెట్ ఏరియాలో ఆయన ఇంటింటా ప్రచారం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కిరణ్‌కుమార్ రెడ్డి రికార్డు మెజార్టీతో గెలుపొందడం ఖాయమై పోయిందన్నారు. కార్యక్రమంలో నాయకులు చెంచారపు బుచ్చిరెడ్డి, పన్నీరు శ్రీనివాస్, పజ్జూరి జయహరి, మేడ శ్రీనివాస్, బనుక శివరాజ్ యాదవ్, కాయి తాపురం మహేందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, ప్రవీణ్ కుమార్, ప్రకాష్, ప్రవీణ్, మల్లేష్, సిద్దిరాములు, శివ ఉన్నారు.

ఇంటింటి ప్రచారం

చామల కిరణ్ కుమార్‌రెడ్డి గెలుపు కోరుతూ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం 3వ వార్డు బాలాజీ నగర్‌లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రభాకర్, ప్రవీణ్, నితిన్, భాస్కర్, కరుణాకర్, దేవేందర్ ఉన్నారు.

అభివృద్ధికే పట్టం కట్టాలి

బచ్చన్నపేట : ప్రజాఅవసరాలను దృష్టిలో పెట్టుకొని అందరికి అవసరమైన సంక్షేమ పథకాలను అందిస్తూ అభివృద్ధికి పాటు పడుతున్న అధికారి పార్టీకే ఎంపీ ఎన్నికల్లో పట్టం కట్టాలని ఆ పార్టీ సీనియర్ నాయకుడు జంగిటి విద్యానాథ్ అన్నారు. శనివారం మండలంలోని కొన్నె, లింగంపల్లి నక్కవానిగూడెం, బండనాగారం గ్రామాలకు చెందిన పలు పార్టీల నాయకులు డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్‌లో చేరారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

లింగాలఘణపురం: లింగాలఘణపురం మండలంలోని నెల్లుట్ల శివారులో దీకొండ రాజు వ్యవసాయ బావి వద్ద సుమారు 45 నుంచి 50 ఏళ్ల వయసు ఉన్న వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు లింగాలఘణపురం ఎస్సై చింత రాజు తెలిపారు. మృతుడు నలుపురంగు ప్యాంటు, సన్నని తెలుపు, నలుపు రంగు గీతల గల షర్టు ధరించి ఉన్నాడు. మృతదేహం పూర్తిగా ఎండి బిగుసుకుపోయి నలుపు రంగులో ఉందని తెలిపారు. గుర్తుతెలియని మృతదేహంగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు. మృతుడి ఆనవాళ్లు ఏమైనా ఆధారాలు లభిస్తే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

ప్రజల చూపు.. బీజేపీ వైపు

● బీజేపీ వరంగల్ ఎంపీ అభ్యర్థి అరూరి



జనగామ : బీజేపీలో చేరిన లక్ష్మి



చిల్పూరు : పార్టీలో చేరిన వారితో అరూరి

చిల్పూరు: పేదల సంక్షేమం కోసం పాటుపడుతున్న ప్రధాని మోదీ మళ్లీ పీఎం కావాలని ప్రజలంతా బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని బీజేపీ వరంగల్ ఎంపీ అభ్యర్థి అరూరి రమేశ్ అన్నారు. మండలంలోని చిన్నపెండ్యాలలో శనివారం పార్టీ నాయకుడు ఇల్లందుల సుదర్శన్, పార్టీ మండల అధ్యక్షుడు గంటె ఉపేందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నుంచి అరూరి సమక్షంలో బీజేపీలో చేరగా కండువాలు కప్పి ఆహ్వానించారు. చేరిన వారిలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు టి.ప్రవీన్‌కుమార్, వంగాలపల్లి మాజీ సర్పంచ్ అరూరి ప్రణీతప్రదీప్, గౌడ సంఘం అధ్యక్షుడు టి.వెంకటేశ్వర్లు, రూపేష్, శ్రీనివాస్, రాజు, మొగిళిగౌడ్, లక్ష్మణ్‌లు చేరారు. కార్యక్రమంలో క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ధర్మారావు, సుభాష్, టి.లింగమూర్తి, రాములు, శ్రీనివాస్, పాల్గొన్నారు.

రఘునాథపల్లి: అరూరి రమేశ్ గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు కోరారు. శనివారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్ అధ్యక్షతన జరిగిన పార్టీ పోలింగ్ బూత్ అధ్యక్షుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు కావటి ముత్యాలు, మంద వెంకటేశం యాదవ్, కోడెల యాదగిరి పాల్గొన్నారు.

'అరూరి' సమక్షంలో బీజేపీలో చేరిక

జఫర్‌గఢ్ : జఫర్‌గఢ్ శివారు వడ్డెగూడెంకు చెందిన మహిళలు హనుమకొండలోని తన నివాసంలో వరంగల్ బీజేపీ అభ్యర్థి అరూరి రమేశ్ సమక్షంలో శనివారం బీజేపీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

బీజేపీలో చేరిక

జనగామ: జనగామ వర్ధన్ ఆశ్రమ నిర్వాహకురాలు, సామాజిక సేవాకర్త కత్తుల లక్ష్మి శనివారం బీజేపీలో చేరారు. హైదరాబాద్ ప్రధాన పార్టీ కార్యాలయంలో జరిగి న ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆశీర్వాదంతో గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కమలం పార్టీలో చేరారు.

బీజేపీతోనే సుస్థిర పాలన

నర్మెట: సుస్థిర పాలన బీజేపీతోనే సాధ్యమని ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి మూడోసారి మోదీని ప్రధానమంత్రిని చేయాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉడుగుల రమేష్ అన్నారు. పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు అధ్యక్షతన శనివారం మండలకేంద్రంలో నిర్వహించిన బూత్ అధ్యక్షుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో కమలం బూర నర్సయ్య గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి దేశాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్, కిసాన్‌మోర్చా జిల్లా కార్యదర్శి బైరగోని ఆంజనేయులు,మండల ఉపాధ్యక్షుడు కొన్నె రాజు, చెవుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

బచ్చన్నపేట : అమలుకు సాధ్యం కాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వానికి ఎంపీ ఎన్నికల్లో గుణపాఠం తప్పదని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు, డోర్నకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బేజాడి బీరప్ప అన్నారు. శనివారం స్థానిక శ్రీనివాస గార్డెన్‌లో ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిమ్ముల నరేందర్ రెడ్డి అధ్యక్షతన బూత్ స్థాయి, కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జనగామ అసెంబ్లీ ఇన్‌చార్జ్ హరిగౌడ్, అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, నాయకులు

తరిగొప్పుల: ముచ్చటగా మూడోసారి మోదీ దేశ ప్రధాని కావడం ఖాయమని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాస్ అన్నారు. మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని అక్కరాజుపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని భువనగిరి బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. శ్రీనివాస్, ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసాద్, రాంబ్రహ్మచారి, రాజు, శ్రీనివాస్, రాజేందర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం




నర్మెట : లక్ష్మయ్య మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న డీసీసీ ఉపాధ్యక్షుడు

చిల్పూరు: మండలంలోని లింగంపల్లికి చెందిన కండ్లకోలు రామస్వామి అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశానుసారం మాజీ సర్పంచ్ ఏదునూరి రవీందర్ రూ. 2000 బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆయన వెంట బాలరాజు, నరేందర్, రాజు, రమేష్, రజాక్, తరుణ్, సత్తయ్య, బాలకృష్ణ, రాములు తదితరులు ఉన్నారు.

బచ్చన్నపేట : మండలంలోని కొన్నె గ్రామంలో కుందారపు మురళికి గుండె ఆపరేషన్ కాగా నిరుపేద కుటుంబానికి ఆ గ్రామ సామాజిక సేవాకర్త కోడూరి శివకుమార్‌గౌడ్ శనివారం బాధితుడిని పరామర్శించి రూ. 5వేలు అందిచారు. ఆయన వెంట నాయకులు కుందారపు గోపాల్, శంకరయ్య, రవి, పురుషోత్తమ్, ధనుంజయ్, వెంకటేష్, భద్రయ్య, శ్రీనివాస్, రమేష్ పలువురు ఉన్నారు.

నర్మెట: మండల కేంద్రానికి చెందిన ఎనుగుల కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, కొలెపాక లక్ష్మయ్య వడదెబ్బతో శుక్రవారం రాత్రి మృతి చెందాడు. డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి శనివారం బాధిత కుటంబాలను పరామర్శించి నిత్యావసర సరుకులను అందజేశారు. పరామర్శించిన వారిలో దేవులపల్లి భాగ్యలక్ష్మి, పులి రేణుక, ప్రజ్ఞాపురం శ్రీధర్, ప్రభుదాస్, తిరుపతి, వినోద్, భూపతి, కనకయ్య, రవి, మహేష్, దయాకర్ ఉన్నారు.

మహాధర్నాకు తరలిన ఎమ్మార్పీఎస్ నేతలు



హైదరాబాద్‌కు తరలివెళ్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

జనగామ రూరల్: ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద తలపెట్టిన ధర్నాకు శనివారం ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 80 లక్షల మంది మాదిగలకు కాంగ్రెస్ నమ్మక ద్రోహం చేసిందని అన్నారు.అత్యధిక శాతం ఉన్న బీసీలను సైతం విస్మరించిందని అన్నారు. తరలిన వారిలో కిషోర్, రాజశేఖర్, రవీందర్ , అనిల్‌కుమార్, రాజు, మల్లేష్, చరణ్, రవి, సోమరాజు, ఉపేందర్, రాము, శ్రావణ్, తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



ప్రజలను కలిసి మాట్లాడుతున్న సీఐ, ఎస్సై

పాలకుర్తి: మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీఐ మహేందర్ రెడ్డి, ఎస్సై ప్రసన్నకుమార్ అన్నారు. శనివారం మండలంలోని 50 కిలోమీటర్ల దూరంలో ప్రయాణించి సిరిసన్నగూడెం, వల్మిడి, ముత్తారం, మంచుప్పుల, చెన్నూరు. మైలారం, విస్నూరు, చీమలభామి తండా, లక్ష్మినారాయణపురం గ్రామాల్లో ప్రజలను కలిసి వారితో మాట్లాడి సమస్యలు విన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలా వ్యవహరించాలనే అంశాలను మాట్లాడి అవగాహన కల్పించామన్నారు. ఎన్నికల సమయంలో సీసీ కెమెరాలు ఉండాలని అన్నారు.

సోషల్ మీడియా వారియర్స్‌పై వేధింపులు తగవు

దేవరుప్పుల : బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్‌పై అధికార పార్టీ పరోక్ష వేధింపులు తగవని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్ల సుందర్‌రామిరెడ్డి విమర్శించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యయుతంగా పార్లమెంటు ఎన్నికల సమయంలో సోషల్ మీడియాలో ప్రతిపక్షాల భావస్వేచ్ఛ ప్రకటనకు భంగం కలిగించేలా తమ పార్టీ వారియర్స్‌పై అధికారుల ఒత్తిడిలు పునరావృతం చేయొద్దన్నారు. అధికారులు సోషల్ మీడియాపై ద్వంద వైఖరి ప్రదర్శిస్తే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకవెళ్తామన్నారు.

వాహనాలు తనిఖీ చేయాలి



బచ్చన్నపేట : ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని ఆపి తప్పకుండా తనిఖీ చేయాలని ఎక్స్‌పెండేచర్ అబ్జర్వర్ శ్రీ సాయన్ దెబ్బర్మ అన్నారు. శనివారం మండలంలోని కొన్నె వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టును తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని గోపాల్‌నగర్ చౌరస్తా, కొన్నె గ్రామాల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. మోతాదుకు మించి డబ్బులను తీసుకెళ్తున్నా, మద్యాన్ని తీసుకెళ్తున్నా వాటిని పట్టుకొని వెంటనే సీజ్ చేయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎస్సై సతీష్‌కుమార్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

కులమతాలను రెచ్చగొట్టే వారికి బుద్ధి చెప్పాలి



తరిగొప్పుల: ప్రచారం చేస్తున్న ఎస్వీ రమ

తరిగొప్పుల: చొక్కాలు మార్చినంత తేలికగా పార్టీలు మారుస్తూ కులమతాలను రెచ్చగొట్టి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని అలాంటి వారికి తగిన బుద్ధిచెప్పాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్వీ రమ అన్నారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు భూక్య చందునాయక్ అధ్యక్షతన శనివారం మండల పరిధిలో నిర్వహించిన ప్రచారంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొట్ల శ్రీనివాస్‌తో కలిసి ఆమె ప్రచారం చేపట్టారు. నిత్యం ప్రజల కోసం ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాటం నిర్వహిస్తున్న సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ.జహంగీర్ నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సీపీఎం మండల కార్యదర్శి అంజయ్య, బుచ్చయ్య, యోహాన్, రమేష్, సమ్మయ్య, పాల్గొన్నారు.

నర్మెట: నిత్యం ప్రజాసమస్యలపై పోరాడే సీపీఎం అభ్యర్థి ఎండి జహంగీర్‌ను పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలని సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్వీ రమ అన్నారు. మండల కేంద్రంతోపాటు అమ్మాపురం, వెల్దండలలో మండల కార్యదర్శి ప్రజ్ఞాపురం నర్సింహులు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ప్రచారంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో రాజారాం, కృష్ణమూర్తి కమలాకర్, లక్ష్మినారాయణ, పాల్గొన్నారు.

జనగామ రూరల్: శ్రమజీవులకు అండగా నిరంతరం పోరాడే వ్యక్తి సీపీఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి రాజు అన్నారు. శనివారం పట్టణంలోని పాలకేంద్రం ఏరియాలో కార్యాకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు వెంకట మల్లయ్య, లింగం తదితరులు పాల్గొన్నారు.

ఆలయ శిఖరంపై మంటలు



మంటలు ఆర్పివేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

పాలకుర్తి టౌన్: సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయం గుట్ట శిఖరంపై ప్రమాదవశాత్తు శనివారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం జరిగింది. భక్తులు శిఖరంపై ఉన్న దీపంలో ఒకేసారి పెద్ద ఎత్తున ఒత్తులు వేసి వెలిగించడంతో పొగతో మంటలు లేవడంతో గమనించిన భక్తులు ఈలయ ఈఓ లక్ష్మీప్రసన్నకు సమాచారం ఇచ్చారు. స్థానిక దేవస్థానంలో ఉన్న అగ్నిమాపక కేంద్రం సిబ్బందికి ఈఓ సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది చేరుకొని ఆలయ శిఖరంపై దీపంలో పొగతో మండలను ఆర్పివేశారు.